
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు 9







## సూక్ష్మ స్థాయి ప్రణాళికలు
# రూపొందించండి

• అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం • తాగునీటి సరఫరాపై జూమ్ మీటింగ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వేసవి కార్యాచరణ కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఉన్నతాధికారులు, సీజీఎం, జీఎంలతో ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వేసవిలో సమర్థంగా తాగునీరు సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు. గత వేసవిలో డిమాండ్ ను దృౕష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. వేసవిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి 15 నుంచి జూన్ 15 వరకు 120 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపడతామని వెల్లడించారు. ఈ సమయంలో తాగునీటి సరఫరా, సమయాల్లో సూక్ష్మ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తాగునీటి సరఫరా చేయవచ్చన్నారు. తాగునీటి సరఫరా, పైపులైన్లకు సంబంధించి ఏవైనా పనులు ఉంటే ఇప్పుడే పూర్తి చేసుకోవాలని సూచించారు. నూతన పైపులైన్ల నిర్మాణం, మిగతా 2లో

## ప్రజావాణికి 1630 దరఖాస్తులు

స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణికి ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 1630 మంది తమ సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పి.,ముకుందరెడ్డి,ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి. సాయిరాం,జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. రోహిణి,పవన్‌కుమార్ ,సుబ్రమణ్యం,ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం సంక్షేమానికి
# ఎల్లవేళలా కృషి

కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వడ్డెర సంఘం సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారిని అన్ని విధాల అభివృౕద్ధి పరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృౕషి చేస్తుందని వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆల్ ఇండియా వడ్డెర సంఘం జనరల్ సెక్రెటరీ గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలు తిరిగి తన సంఘం తన జాతి అభివృౕద్ధికి కృౕషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో తన తల్లి కూన మహాలక్ష్మి పేరు మీదుగా వడ్డెర పేద ప్రజల మిగతా 2లో

## ట్రాఫిక్ ఏర్పాట్లు ఆంక్షలపై

## సలహా ఇచ్చిన అదనపు సిపి. పి.విశ్వ ప్రసాద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరంను పురస్కరించుకుని డిసెంబర్,31 అర్థరాత్రినుంచి నూతన సంవత్సరంవరకు జరిగే నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా చేపట్టవల్సిన ట్రాఫిక్ ఏర్పాట్లు, వివిధ ప్రాంతాల్లో విధించవల్సిన ఆంక్షలను పకడ్బంధిగా నిర్వహించే విషయంపై సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్ తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా నగర అదనపు సి.పి. పి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లోగల 172 ముఖ్యమైన,రద్దీగల ట్రాఫిక్ జంక్షన్ల,ఇంటర్‌సెక్షన్స్ రోడ్డు సేఫ్టీపై మిగతా 2లో

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు. సోమవారం దుండిగల్ డిపోచంపల్లిలో టిఆర్ఎస్ కార్యాలయంలో 20 గుంటల స్థలం ఆక్రమణ అక్రమ నిర్మాణం, బాచుపల్లి విఎన్ఆర్ కాలేజ్ నందు 1.36 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణపై నోటీసులు 2015 ఇచ్చిన, ఇప్పటివరకు స్వాధీనం చేసుకోకపోవడంపై ప్రజావాణిలో పూర్తి ఆధారాలతో ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 120/6/2/పి నందు జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం స్థలం 40 లక్షలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల విలువ కలిగిన భూమిని కారు చౌకగా 2019లో మంజూరు చేయడం జరిగిందన్నారు. వీరికి కేటాయించిన స్థలం కన్నా దాదావు 20 గుంటల స్థలం అదనంగా ఆక్రమించుకొని, అందులో జిల్లా పార్టీ కార్యాలయం నిర్మించుకోవడమే కాకుండా ఇటీవలి కాలంలో ఇనాగరేషన్ కూడా చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ భూమిని అప్పనంగా తక్కువ ధరకు కొట్టేయడమే కాకుండా పక్కనే గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణంకు కారకులైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేసిన, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై అడిషనల్ కలెక్టర్ దృాష్టికి ఆధారాలతో సహా అధికారులపై ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 137, 138, 139 నందు విఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, స్కూల్ కి 38.11 ఎకరాలు



మాత్రమే ఉండాలి కానీ పక్కనే గల సర్వేనెంబర్186 నందు ప్రభుత్వ భూమి 1.36 ఎకరాలు ఆక్రమించుకున్నట్లు తక్షణమే ప్రభుత్వానికి స్వాధీనం చేయమని 2015లోని రెవెన్యూ అధికారుల నోటీసు ఇచ్చిన ఇప్పటివరకు స్వాధీనం చేసుకోకపోవడం, స్కూలు కాలేజీ నందు యు ఎల్ సి భూమి కూడా కలదని, ప్రభుత్వ భూమి నందు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, తక్షణమే పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని విఎన్ఆర్ విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్రవాహనాలను తస్కరించిన ఘరానా దొంగను పట్టుకున్న టప్పాచబుత్ర పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్రవాహనాలను తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని టప్పాచబుత్ర పోలీసులు పట్టుకుని అతనివద్దనుంచి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపిన సంఘటన సోమవారం టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మున్వర్ తెలిపిన వివరాల ప్రకారం.... మెహిదీపట్నం జీర్రా తక్యా స్కూల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అమేర్ (19) ఏ పని చేయకుండా తిరుగుతున్నాడని,ఇతను నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఆటో మొబైల్ వాహనాలను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్నాడని ఏ.సి.పి. తెలిపారు. ఈనెల 27వ తేదిన జీర్రాలోని సర్వర్‌నగర్‌లో పార్కింగ్‌చేసి ద్విచక్రవాహనాలను తస్కరించడంతో, వాహన యాజమాని టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, తమ పోలీసులు నిందితుడికోసం తీవ్రగా గాలిస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో ఎస్.ఐ. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## శబరిమలైలోని నీలక్కల్ మార్గంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం-అల్పాహారం బ్రోచర్ ఆవిష్కణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జనవరి,7వ తేదినుంచి 14వ తేదివరకు శబరిమలైలోని నీలక్కల్ మార్గమధ్యలో శబరిమలైకువచ్చే భక్తులు,మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు ప్రతి రోజు వేలాది మందికి, అల్పాహారం, అన్నదానం, మంచినీరు,పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.రాకేష్,కోశాధికారి అనిల్ నాయర్‌లు తెలిపారు. సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ ప్రధాన కార్యాలయంలో శబరిమలైలో నిర్వహించే అన్నదానం,అల్పాహారం కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం క్యాతం రాధాకృష్ణ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా శబరిమలైలోని నీలక్కల్‌లో ప్రతి రోజు వేలాది మంది అయ్యప్ప భక్తులకు, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఏవరైనా దాతలు, ఆర్థిక,వస్తూ రూపేనా,సహాయ సహకారాలు అందించేవారు తమ వెబ్‌సైట్‌ను చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, విజయేందర్‌రెడ్డి, రోహిత్, జగదీష్, కళ్యాణ్,శ్రీహరి, కృష్ణ, ఆశోక్,ఎం. శ్రీనివాస్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి,20లోగా కళాశాల విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌ల హార్డ్ కాపీలను సమర్పించాలి-జి. ఆశన్న



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోకి వచ్చేటటువంటి ప్రభుత్వ, ప్రై వే ట్ ,యూనివ ర్సిటీ ఇంజనీరి ంగ్ నర్సింగ్,ఇతర కళాశాల లకు సంబం ధించిన 2017- 18 నుంచి 2024- 25 సంవత్సర ంవరకు ఉన్న పెండింగ్ అప్లికేషన్స్‌కు సంబం ధించిన హార్డ్ కాపీలను జనవరి, 20లోగా ఉపకార వేతనా లకు సంబంధిం చిన దరఖాస్తు ఫారాల హార్డ్ కాపీలను సమర్పించ ాలని హైదరాబాద్ జిల్లా బి.సి.సం క్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఫీజుకు సంబంధించి చాలా అప్లికేషన్లు నో ఫీస్ అని ఈ-పాస్ వెబ్‌సైట్‌లో చూపించడం జరుగుతు న్నదని, కళాశాల యాజమాన్యంవారు సదరు సంబంధిత శాఖ సోషల్ వెల్ఫేర్‌గాని, పిఎంయు సెంటర్‌ను సంప్రదించి ఫ్రీ స్ట్రక్చర్‌ను ఈ-పాస్‌లో అప్‌డేట్ చేయించు కోవ ల్సిందిగా ఆయన పేర్కొన్నారు. ఫీజు స్ట్రక్చర్‌లో అప్‌డేట్ చేసుకోననిచో అట్టి కళాశాలలకు స్కాలర్‌షిప్ ,ట్యూ షన్ ఫీజు రాకపో యి నచో సంబం ధిత కళాశాల యాజమా న్యం తగిన బాధ్యత వహించవల్సి ఉంటుం దని,అట్టి వారిపై శాఖపర మైన చర్య లకోసం సంబం ధిత ఉన్నతా ధికారు లకు తగిన సిఫా రసు చేయడం జరుగుతుందన్నారు.

# ట్రాఫిక్ ఏర్పాట్లు ఆంక్షలపై

## సలహా ఇచ్చిన అదనపు సిపి. పి.విశ్వ ప్రసాద్

**మొదటి పేజి తరువాయి :**పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను సూచించారు. ప్రధానంగా ట్యాంక్‌బాండ్,ఎన్టీఆర్ మార్గ్,పి.వి.ఎన్.ఆర్. మార్గ్,షాప్పింగ్, కమర్షియల్స్ రెస్టారెంట్,పబ్,బార్ ఏరియా, జూబ్లీహిల్స్,బంజారహిల్స్, పంజాగుట్ట,ఖైరతాబాద్,సైఫాబాద్ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి 11.00 గంటలనుంచి బుధవారం అర్ధరాత్రి 2.00 గంటలవరకు ట్రాఫిక్ ఆంక్షలను విధించడం జరుగుతుందని, ట్రాఫిక డైవర్షన్‌నుకూడ పకడ్బందిగా అమలు చేయాలని ట్రాఫిక్ పోలీసు అధికారులను సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ర్యాష్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్,హెల్మెట్ ధరించకుండ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి తనిఖీలను ఎంతో పకడ్బందిగా నిర్వహించి,ఏలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పూర్తి చర్యలు తీసుకోవాలన్నారు.

## సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించండి

**మొదటి పేజి తరువాయి :**ఇతర సామగ్రి అవసరాలుంటే.. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఒక సంవత్సరంలో ప్రధానంగా 6 డివిజన్లలోని 20 సెక్షన్ల నుంచి అధికంగా ట్యాంకర్లు బుక్ అయ్యాయని తెలిపారు. గత వేసవిలో వంద కుటుంబాలు 31 వేల ట్రిప్పులను బుక్ చేశారన్న ఆయన.. వారికి ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో కారణాలు తెలుసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు 40 వేల కుటుంబాలు 70% ట్యాంకర్ బుక్ చేశారన్నారు. వీరి ప్రాంగణాల్లో సర్వే చేస్తే.. 18 వేల కుటుంబాలు మాత్రమే ఇంకుడు గుంతల నిర్మాణాలు కలిగి ఉన్నాయన్నారు. మిగిలిన వారికి నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోకుంటే వచ్చే ఏడాది నుంచి ట్యాంకర్ రేట్లు రెట్టింపు చేస్తామని పేర్కొన్నారు. గత 15 రోజులుగా ట్యాంకర్ల బుకింగ్ పెరిగిందని, అయితే క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి గడువు దాటకుండా ఎప్పటి ట్యాంకర్ అప్పుడే డెలివరీ చేసినట్లు ఎండీ తెలిపారు. దీంతో పెండెన్సీ లేకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ట్యాంకర్లు అధికంగా బుక్ చేసుకునే ప్రాంతాల్లో స్పెషల్ ఆఫీసర్ లను నియమిస్తామని ఎండీ తెలిపారు. వీరు పరిస్థితుల్ని పర్యవేక్షిస్తారన్నారు. డీజీఎం స్థాయిలో డివిజన్ కు ఒక నోడల్ ఆఫీసర్లను సైతం నియమిస్తామన్నారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ... ట్రాన్స్ మిషన్ లైన్ల మీద ఎమర్జెన్సీ, జంక్షన్ పనులు, వాల్వ్, లీకేజీ పనులు పూర్తి చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని పేర్కొన్నారు. ఈ మీటింగ్ లో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం సంక్షేమానికి ఎల్లవేళలా కృషి

**మొదటి పేజి తరువాయి :** గృాఎహ నిర్మాణం కోసం ఉచిత పట్టాలు పంపిణీ చేశానని తెలిపారు. అలాగే అధికారంలో ఉన్నా లేకున్నా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృాఎషి చేస్తానని అన్నారు. అన్ని కులాల అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, జాతీయ యువజన అధ్యక్షులు రమేష్ ముంజల్కర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నగేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొంత చిరంజీవి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులు ఎస్ మురళి, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి చిన్న, నియోజకవర్గ వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంకోఠిలోని కచ్చి భవన్‌లో శ్రీకచ్చి మిత్ర మండల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రాంకోఠిలోని కచ్చి భవన్‌లో శ్రీకచ్చి మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో కళ్యాణ్‌జీ గోసర్,జయ జాగిర్దార్, నితిన్ ఘరోడ్,పంకజ్ మావ్‌లా, ప్రదీప్ సంఘ్వీ,లహెర్‌చంద్ లోడాయ, రిధేష్ జాగిర్దార్,ఆరోలో ఆసుపత్రి హిల్డా సుజాత, గిరిష్ ,ఫైజల్, అవంతిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందను నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించారు.

# ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం కోసం గీతం అవగాహన

## చెన్నా డిజిటల్ సొల్యూషన్స్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, ఇంక్లైన్ ఇన్వెన్షన్స్‌తో విడివిడిగా ఒప్పందాలు








హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృ ఎద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ప్లేస మెంట్ అవకాశాలను అందించడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగు పరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్–ఆన్–చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేథతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది. మూడేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖర న్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకానాథ్, ఐఐ సహ–వ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఫక్రూఎద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యాలు విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా గీతం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు. ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేయడం కోసం ఈ అవగాహనా ఒప్పందాలు ఉపకరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

# ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో అండర్-11 బాలుర విభాగంలో ఛాంపియన్‌గా పట్లోళ్ల ఇంద్రారెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో అండర్–11 పురుషుల విభాగంలో ఛాంపియన్ గా నిలిచాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెం–11లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ కు సంబందించిన వివరాలను అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు వెల్లడించారు. కాన్పూర్లో గతవారం క్రిష్ణ గోపాల్ కపూర్ మెమోరియల్ ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ ను ఐదు రోజుల పాటు నిర్వహించారు. టోర్నమెంట్లో అకాడమీకి చెందిన పట్లోళ్ల ఇంద్రారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారని, అండర్–11 పురుషుల విభాగంలో పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఛాంపియన్ గా నిలిచాడని, ఓపెన్ కేటగిరీలో అన్ని గేమ్స్ విజేతగా నిలిచి భరత్ కుమార్ రెడ్డి లక్షరూపాల ప్రైజ్ ని గెలిచాడని తెలిపారు. పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఫిడే రేటింగ్స్ తన పాయింట్స్ ని మెరుగుపరుచుకున్నాడని సందీప్ నాయుడు తెలిపారు. గ్రాండ్ మాస్టర్స్ అవ్వడమే తమ లక్ష్యమని విజేతలు పేర్కొన్నారు.

## భారత జాతీయ లోక్ దళ్ వ్యవస్థాపక దినోత్సవం



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : భారత జాతీయ లోక్ దళ్( ఓం ప్రకాష్ చౌ తాల) పార్టీ ఆవిర్భావ దినోచ్చవ వేడుకలు. పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా. పార్టీ కోసం శ్రమించి అమరులైన కార్యకర్తలు, నాయకులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన అనంతరం, పార్టీ. జాతీయ కార్యదర్శి, తెలంగాణ. అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు నేతలు, కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడు తూ చరణ్ సింగ్, దేవీలాల్, ఓంప్రకాష్ చౌతాల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## ప్రత్యేక ఆఫర్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఫెస్టివల్ ప్రారంభం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, మైన్ డైమండ్ ఫెస్టివల్ ను ఆవిష్కరించింది. మలబార్ ప్రత్యేక బ్రాండ్ మైన డైమండ్స్ నుండి అత్యుత్తమ వజ్రాభరణాలను ప్రదర్శించే ఈ ఫెస్టివల్ 2024 డిసెంబర్ 7 నుండి 2025 జనవరి 12వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూముల్లో నిర్వహించబడుతుంది. మైన్ డైమండ్ ఫెస్టివల్ సందర్భంగా వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపును ఆస్వాదించడానికి, పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై వంద శాతం మార్పిడి విలువను పొందడానికి వినియోగదారులకు ప్రత్యేక అవకాశాన్ని పొందుతారు. తమ కస్టమర్లకు సాటిలేని విలువను అందిస్తూనే వజ్రాల ప్రకాశాన్ని, ఆభరణాల అందాలను వేడుకగా జరుపుకోవడానికి మలబార్ ఈ ఫెస్టివల్ రూపొందించిందని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజ్‌మెంట్ తెలిపింది. మిరుమిట్లు గొలిపే సాలిటైర్లు, సొగసైన పార్టీ వేర్, వెర్సటైల్ క్యాజువల్ పీసెస్, అధ్భుతమైన వివాహ ఆభరణాల ఎంపికలతో సహా అధ్భుతమైన వజ్రాభరణాల శ్రేణిని ఈ మైన్ డైమండ్ ఫెస్టివల్ అందిస్తుందన్నారు. విభిన్నమైన అభిరుచులు, వివిధ సందర్భాలకు సరిపోయే ఈ సేకరణల్లో స్టేట్‌మెంట్ నెక్‌పీస్‌లు, మిరుమిట్లు గొలిపే చెవి పోగులు, సున్నితమైన స్టడ్స్, టైమ్‌లెస్ రింగ్స్ ఉన్నాయని తెలిపారు. అన్ని వయస్సుల వారికి, విభిన్న అభిరుచులు కలిగిన కస్టమర్లకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క విస్తృతమైన, ప్రత్యేక మైన ఎంపికలు ఈ ఫెస్టివల్‌లో అందుబాటులో ఉంటాయని, భారతదేశంలో విశ్వసనీయ, అందరూ ఇష్టపడే ఆభరణాల బ్రాండ్‌గా మైన్ నిలిచిందని వారు వివరించారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి ఆహ్మద్ తమ ఉత్సాహాన్ని పంచుకుంటు చక్కదనం, ప్రత్యేకత రూపుదిద్దుకున్న ఆభరణాలను అందించడం కోసం అచంచలమైన మా ప్రయత్నంలో భాగంగా మా వజ్రాభరణాల సేకరణల యొక్క అనుమానమైన వైభవాన్ని ఆస్వాదించడానికి మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా ప్రేమ, నిబద్ధత, మారుపురాని సుమధుర క్షణాలను అందిస్తాయని, కలకాలం నిలిచిపోయే వజ్రాల ఆకర్షణతో జీవితంలోని అసాధారణ క్షణాలకు మెరుపులు జోడించాలనే మా లక్ష్యానికి నాణ్యత, ఖచ్చితత్వం పట్ల మాకున్న అంకిత భావానికి మైన్ డైమండ్ ఫెస్టివల్ ఒక నిదర్శనమని ఆయన వివరించారు.

# సన్మానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహా సభలలో సాహితీ సంస్థల ప్రతినిధులలో ఒక్కరైన ఆశీష్ సాహితీ సమాజ సేవా సంస్థవ్యవస్థాపకరాలు సత్యవీణమొండ్రేటి ప్రధాన వేదికపై సంస్థ తెలుగు భాషా సేవా కార్యక్రమాల గురించి ప్రసంగించి పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారి చేతుల మీదుగా సన్మానాన్ని పొందారు.. ఈ అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు సత్య వీణ ఓ ప్రకటనలో తెలిపారు.

## యుద్ధ వీర్‌ను సన్మానించిన ఇతి హస్ సంకలనం సమితి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : లోక్ మంత్ర, ఇతిహాస్ సంకలన సమితి, ఆధ్వర్యంలో, ప్రో. ముడికొండ శివప్రసాద్. నెత్రుత్వంలో, సన్మాన కార్యక్రమం, కేశవ మెమోరియల్ లోఆదివారం జరిగింది. ప్రిన్సిపాల్ ప్రో. కిషన్ రావు ప్రెసిడెంట్ , తెలంగాణ, వైస్ ప్రెసిడెంట్, ఇండియా ఆర్గనైజ్ లో భాగంగా. ప్రో. యుద్ధవీర్ కట్ట, కన్వీనర్ ఇంటెలెక్చ్యువల్ సెల్ బిజెపి, ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా యుద్ధవీర్ చేసిన సేవలకు గుర్తించి ఆయనను ఘనంగా సన్మానిచడం జరిగింది. కార్యక్రమంలో పలువురు మేధావులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుమలనగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ జలమండలి జిఎం సునీల్ కుమార్, డీజీఎం అక్షిత, మేనేజర్ నవీన్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తిరుమల నగర్, జవహార్ నగర్ ఏరియాలలో మంజీరా వాటర్ ప్రెషర్ తక్కువగా వస్తుందని కాలనీ వాసులు కార్పొరేటర్ కు తెలిపారు. దీనికి ఆయన వెంటనే స్పందించి, అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, కిషోర్, నారాయణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై స్కిట్




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :స్రింగ్ డేల్స్ హైస్కూల్ (సికింద్రాబాద్) ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దృశ్యరూపక నాటకాన్ని స్కిట్‌ను బాలలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు కూడా స్కిట్‌లో పాల్గొని డ్రగ్స్ ప్రాణాంతక అలవాటు గూర్చిన వివరాలను,ఎలా వదిలించుకోవాలో వివరించారు. స్కూల్స్,కాలేజీల్లో విద్యార్థుల లక్ష్యంగా జరుగుతున్న డ్రగ్స్ దారుణాల గూర్చి విద్యార్థులకు టీచర్స్ వివరించారు. ఈ స్కిట్‌లో 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థిని పి.భార్గవి పాల్గొంది.

# జె.ఎస్ ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

● ఎక్కువ సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్న కాలనీల వాసులు ● ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్‌ను ప్రారంభించిన లగ్గోని శ్రీధర్‌గౌడ్ ● ఉచిత విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యమైనవి : శ్రీ ధర్ గౌడ్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం గురుద్వార్ రోడ్డులోని జె.ఎస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆసుపత్రి ఎండి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జయంతిల ఆహ్వానం మేరకు వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ప్రముఖ రియల్ వ్యాపారి లగ్గోని శ్రీధర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పౌరులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం ఎంతో ప్రాముఖ్యమైనవి అని, అలాంటి విద్య వైద్యాలను ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మారుతున్న ఆహార అలవాట్ల మూలంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు నిత్య వ్యాయామంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడం పరిపాటి అన్నారు. కాలనీలలో స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రి వారు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎప్పటికపుడు వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్లు అందించే సలహాలు, సూచనలు పాటించాలని ఈ సందర్భంగా లగ్గొని శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టైప్ క్వాటర్స్ కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం లూటి చేసిన కేసీఆర్, కేటీఆర్‌లపై ఈడి చర్యలు తీసుకోవాలి

● లోపాయికారి ఒప్పందాలతో ప్రజాధనం లూటి ● క్విడ్ ప్రోకో పద్ధతిలో ఎలోక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీలు ● అప్పటి పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఈ క్విడ్ ప్రోకోతో సంబంధం ● గత బీఆర్ఎస్ ఒప్పందాలు, కాంట్రాక్టులు, లీజులపై విచారణ చేయాలి ● బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : లోపాయికారి ఒప్పందాలతో ప్రజాధనం లూటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఈడిని కోరారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ లోని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి జాయింట్ డైరెక్టర్ గారికి ఫిర్యాధు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ... ఔటర్ రింగ్ రోడ్డు టోల్ లీజును ఐఆర్బీ సంస్థకు ఇవ్వడంలో మరియు వరంగల్, రంగారెడ్డి కైటెక్స్ యూనిట్ల స్థాపనలోనూ అక్రమాలు జరిగాయన్నారు. క్విడ్ ప్రోకో పద్ధతిలో ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీలు టెండర్ లేదా లీజు అగ్రిమెంట్ అయిన వెంటనే బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చాయని ,ఆ వెంటనే బిఆర్ఎస్ ఆ బాండ్లను ఎన్ క్యాష్మెంటు చేసుకున్నదని ఆరోపించారు. అప్పటి పరిశ్రమలు మరియు మున్సిపల్ శాఖ మంత్రి మంత్రి కేటీఆర్ కు ఈ క్విడ్ ప్రోకో తతంగంతో నేరుగా ఒప్పందం ఉందన్నారు. క్విడ్ ప్రోకో చేయడం వల్లనే జాతీయ పార్టీ బీజేపీ తర్వాత అత్యధికంగా ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకే వచ్చాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఒప్పందాలు, కాంట్రాక్టులు, లీజులపై విచారణ వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలను గోల్ మాల్ చేసిన కేసీఆర్ కేటీఆర్ లను అరెస్ట్ చేసి విచారిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షులు గాలిగల్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ కంటైనర్ వల్ల ప్రమాదం




ముషీరాబాద్ చౌరస్తాలో తెల్లవారుజామున రెడీమిక్స్ కంటైనర్ వేగంగా వచ్చి మూడు డిసిఎంలు, ఒక టాటా ఏసీ, ఓ ద్విచక్ర వాహనాన్ని, పోలీస్ రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది తెల్లవారుజామున రెండున్నర గంటల ప్రాంతంలో ముషీరాబాద్ చౌరస్తాలో ఈ సంఘటన చోటుచేసుకుంది నిద్ర మత్తులో ఉన్న కంటైనర్ డ్రైవర్ మహ్మద్ యూసుఫ్ నిర్లక్ష్యంగా వాహన న డిపి బీభత్సం సృష్టించారు డీసీఎం వాహనం టైర్ పంచర్ కావడంతో టైర్ మార్చేందుకు ప్రయత్నిస్తున్న టైం లో అతివేగంతో వస్తున్న కాంక్రీట్ మిక్చర్ లారీ డీ కొట్టడం జరిగింది ఈ ఘటనలో ఓ డి సి ఎం డ్రైవర్ మృతిచెంది, మరో ముగ్గురికి గాయాలు చికిత్స కోసం క్షతగాత్రులను గాంధీ ఆస్ప త్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్ను అదువులోకి చిలకలగూడ పోలీసులు రెండున్నర గంటల ప్రాంతంలో ముషీరాబాద్ చౌరస్తాలో వెహి కల్ చెకింగ్ కోసం నిలిపిన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ సంబంధించిన రక్షక్ వాహ నాన్ని సైతం ఢీకొట్టిన కంటైనర్ .ప్రమాదం నుంచి తృటిలో తప్పిం చు కున్న ముషీరాబాద్ ఎస్ఐ, రక్షక భవనంలో ఉన్న పోలీస్ సిబ్బం ది. కూడా ప్రమాదం నుండి తప్పించుకున్నారు. **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలి

## కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీలలో ఏర్పడుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది చూడాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమస్యలు పెరుగుతున్నాయని సమస్య చిన్నదిగా ఉన్నపుడే పరిష్కరించుకుంటే ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ, ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్ వద్ద జరుగుతున్న రోడ్ల మరమ్మతు పనులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జిహెచ్ఎంసి ఎఈ రాజ్‌కుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. వీలైనంత త్వరగా రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శర వేగంగా పనులుపూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోరక్షక్ యాదగిరిరావు, ఎపిఆర్ క్రిస్టల్ విల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామ్మోహన్, అంజిరెడ్డి, ట్రెజరర్ వీరస్వామి, బిజెపి నాయకులు శరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల జెఎసిలో సభ్యత్వానికి గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల వినతి

## జెఎసి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సిలో సభ్వత్యం ఇవ్వాలని తెలంగాణ జిల్లా గ్రంతాలయ సంస్థల పెన్షనర్లు పెన్షనర్ల జెఎసిని కోరారు. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కొక్కుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, ఉపాధ్యక్షులు పి. నాగేశ్వర్‌రావు, గౌరవ అధ్యక్షులు కనకంటి వీరప్ప, తుమ్మ సత్యనారాయణలు జె.ఎ.సి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన లక్ష్మయ్య వెంటనే జెఎసిలో సభ్యత్వం అందజేసినందుకు శుభాకాంక్షలు తెలుపుత ప్రధాన సమస్య 010 పద్దు, మెడికల్ రియంబర్స్‌మెంట్ గురించి కూడా క కృషి చేయాలని కోరారు.

# రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్‌గా వీరప్ప



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్‌గా రిటైర్డ్ లైబ్రేరియన్ కనకంటి వీరప్ప ఎన్నికయ్యారు. ఎన్జీఓస్‌కాలనీ లోని శాఖా గ్రంథాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు వీరప్పను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ హోస్ట్ చేయనున్న యాంటీ-రిజల్యూషన్ పార్టీ మైండ్‌స్పేస్ సోషల్, రహేజా ఐటీ పార్క్‌లో




హైదరాబాద్: మేజర్ న్యూస్: ఈ నూతన సంవత్సర పండుగ సందర్భంగా, సోషల్ వారి ది యాంటీ రిజల్యూషన్ పార్టీతో వేడుకను పునఃప్రారంభిస్తూ, వారి తీర్మానాలను తలుపు వద్ద ఉంచమని అతిథులను ఆహ్వానిస్తోంది. వాగ్దానాలు, తీర్మానాలను మర్చిపోవాలి. కొత్త సంవత్సరంలో పార్టీని కొనసాగించడానికి సోషల్ సరైన వినోదాన్ని అందిస్తుంది. మేము 2025లో రింగ్ చేస్తున్నప్పుడు, సోషల్లో ని అతిథులు ఉత్సాహభరితమైన డెకర్, లైవ్ మ్యూజిక్, విలాసవంతమైన మెను ఎంపికలతో విద్యుద్దీకరణ వాతావరణాన్ని ఊహించగలరు. వేడుకలో ప్రత్యేకమైన టేక్‌కి పేరుగాంచిన, సోషల్ యొక్క 'ది యాంటీ-రిజల్యూషన్ పార్టీ' ధైర్యమైన, మరవురాని రాత్రిని వాగ్దానం చేస్తుంది. ఇది తిరుగుబాటు ట్విస్ట్‌తో నూతన సంవత్సర ఉత్సాహం యొక్క ఖచ్చితమైన సమ్మేళనం. మీరు కుటుంబం, స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు వారితో జరుపుకోవడానికి అక్కడ ఉన్నా, మీరు మిస్ చేయకూడదనుకునే న్యూ ఇయర్ బాష్ ఇది. మీ క్యాలెండర్‌లను గుర్తు పెట్టుకోండి, 2024ని ఉత్సాహంగా ప్రారంభించడానికి సిద్ధం చేయండి!తేదీ: డిసెంబర్ 31, 2024సమయం: సాయింత్రం 7:00 నుండి స్థలం: మైండ్‌స్పేస్ సోషల్, రహేజా ఐటీ పార్క్, సర్వే నెం.64, గ్రౌండ్ ఫ్లస్, హైదరాబాద్, టిక్కెట్లు: జొమాటో ద్వారా జిల్లాలో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# ఎంఎన్ఆర్ హోమియోపతిక్ వైద్య కళాశాలలో ఫంక్షనల్ మెడిసిన్‌పై ప్రసంగాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో భాగంగా, ఎం.ఎన్.ఆర్. హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం.ఏ.టి) సహకారంతో 'ఫంక్షనల్ మెడిసిన్ అండ్ ఇంటిగ్రేషన్ ఇన్ థెరప్యూటిక్స్ ఆఫ్ ది డే' అనే అంశంపై సైంటిఫిక్ సెషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా దీప ప్రజ్వలన చేసి హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ మరియు ప్రముఖ హోమియోపతి వైద్యుడు డా.జి.భరత్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎం.ఎన్. ఆర్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ డా.మణిలాల్ అధ్యక్షతన వైద్యులను , వైద్య విద్యార్థులను ఆహ్వానించగా , హోమియోపతిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.పి. వెంకటేశ్వర్ రావు తన సందేశాన్ని అందించారు. ఉదయం సెషన్ లో 'ఓజోన్ థెరపీ ' పై డా.మిల్లి షా, ' మోడరన్ స్కర్వీ- విట్.సి' పై డాక్టర్.ఎ.శ్రీకుమార్, అలెర్ట్, యాక్టివ్, అలైవ్ 100 పై డా.దిగంబర్ నాయక్ మరియు నాన్ ఇన్వసివ్ కార్డియాలజీ లో ఇ.ఇ.సి.పి గురించి డా.ఎస్.ఎస్ .సిబియా ప్రెజెంటేషన్లు జరిగాయి.

హెచ్.ఎం.ఎ.టి తరవున సాంకేతిక సలహాదారుడు డా.సి.వి.స్వామి ప్రెజెంటేషన్ల పై విశ్లేషణ చేసి వక్తలను అభినందించారు.రెండవ సెషన్ లో హెచ్.ఎం ఏ.టీ అధ్యక్షుడు డా.కె.గోపాలకృాఎష్ణ స్వాగతోపన్యాసంతో డా.జి.భర్రతెడ్డి స్మారకోపన్యాసం జరిగింది. ప్రధాన కార్యదర్శి , డా.జి.దుర్గాప్రసాద్ రావు డా.జి.భరత్ రెడ్డి స్మారక ప్రసంగం గురించి పరిచయం చేసారు.ఈ సెషన్లో డా.ప్రవీణ్ సక్సేనా ఆరోగ్యం పై ' ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్ ప్రభావం 'అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డా. సుధా చెప్యాల ' ఫంక్షనల్ మెడిసిన్ మోడ్రన్ మెడిసిన్ ' పై వివరాణాత్మక ప్రసంగం చేశారు. చివరగా, ఐ.సి.ఆర్.హెచ్ ( హెచ్.ఎం. ఎ .టి ) డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి ప్రజెంటేషన్ల సారాంశంతో సెషన్ను ముగించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎ. టి సంయుక్త కార్యదర్శి, డా.గౌతం రాళ్ళబండి, గౌరవ కన్సల్టెంట్ డా.హర్షిత వూరే, ఇతర సభ్యులు, ఎం.ఎన్.ఆర్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల డిగ్రీ , పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థిని , విద్యార్థులు మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# లయోలా స్కూల్‌లో ఘనంగా మ్యాథ్స్ డే

▶▶ ఆకట్టుకున్న మ్యాథ్స్ ఫెయిర్ ప్రదర్శన ▶▶ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన చైర్మన్ రంగినేని వెంకట్‌రావు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణిత పితామహుడు సర్ రామానుజన్ జయంతి వేడుకలలో భాగంగా వనస్థలి పురంలోని లయోలా మోడల్ హైస్కూల్‌లో సోమవారం మాథ్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 7వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న సుమారు 2 వందల మంది పాల్గొని వివిధ అంశాలను ప్రదర్శించారు. ఇందులో టైప్స్ ఆఫ్ ఏంజెల్స్, ఏరియా ఆఫ్ సర్కిల్, టైప్స్ ఆఫ్ డ్రాప్స్, ప్రాబబిలిటి, డేటా హ్యాండ్లింగ్, 3 డి, టైప్స్ పొలిగాన్స్ తదితర అంశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాథ్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులకు లయోలా విద్యా సంస్థల చైర్మన్ రంగినేని వెంకట్‌రావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వసంత, ఇన్‌ఛార్జ్ రంగినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మారుతినగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ లో సోమ వారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను వారి సమ స్యలను అడిగి తెలుసు కున్నారు. కాలనీలో కమర్షియల్ ప్రదేశాలలో పార్కింగ్ సమస్య ఉందని స్థానికులు తెలపగా, కార్పొరేటర్ వెంటనే స్పందించి, ట్రాఫిక్ సి. ఐకి ఫోన్ చేసి , ఇక్కడ ప్రత్యేకంగా ఒక కానిస్టేబుల్ ను ఏర్పా టు చేయాలని కోరారు. అదే విధంగా పాడై పోయిన ఐరన్ పోల్స్ ను తొలగించి, వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్, సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా స్వచ్ఛ ఆటో వారిని చెత్త రోడ్డు పైన పేర్చవద్దని, ప్రత్యేక దృాఎష్టి సారించి మున్సిపల్ సిబ్బంది రోడ్ల పైన పేరుకు పోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించా లని కోరారు. కాలనీలో వీధి దీపాల సమస్య పరిష్కరించాలని స్థానికులు, కార్పొరేటర్ శ్రవణ్ ను కోరారు. వారం రోజులలో స్పెషల్ డ్రైవ్ పెట్టి అన్ని వీధి దీపాలను బాగు చేయా లని ఆయన ఏఈ వెంకటేష్ ను ఆదేశించారు. మంచి నీటి సరఫరా గురించి ఆరా తీయగా కొద్ది మందికి మినహాయిస్తే కాలనీలో నీటి సరఫరాలో బాగానే ఉందన్నారు. అనంతరం కార్పొరేటర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో కార్యక్రమానికి హజరై వివిధ సమస్యలపై డి.సి రాజుకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాల నీ వాసులు శంకు,మూర్తి జయకృాఎష్ణ, సుబ్రహ్మ ణ్యం, గణేష్, మహేందర్,రమేష్, మోహన్ రావు, ఎస్ఎఫ్ఏ గిరి తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ కారీ బ్యాగులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

– తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబెర్ సెక్రటరీ రవి గుగులోతు



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, సమాజంలో కి పెద్ద ఎత్తున వస్తూ, వ్యవస్థను తీవ్రమైన ఇబ్బందులకు, గురి చేస్తున్నాయని, వాటిని నియంత్రించే చర్యలు చేపట్టాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,సభ్య కార్యదర్శి రవి గుగులోతు ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో, వారాంతవు సంతల్లో ఈ ప్లాస్టిక్ వినిమయం భయపెడుతోందని, అంతేగాక అనేకమంది చిరువ్యాపారులు పెద్దస్థాయిలో వీటి వాడకాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. సరైన నిర్వహణ లేక గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కొండల్లా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని, పలు ప్రాంతాల్లో ప్లాస్టక్ దహనం జరుగుతున్న వైనం మా సంస్థ గుర్తించిందని, కార్యదర్శి దృాఎష్టికి తీసుకుపోయామన్నారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన పొల్యూషన్ బోర్డు కార్యదర్శి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ముద్రణ చేస్తున్న ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్, మాసపత్రిక సంచికను అందజేశారు.

మున్నూరు కావు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు...

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ మున్నూరు కావు సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. నేరేడ్ మెట్ మున్నూరు కావు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జనవరి 5 వ తేదీన దీన్ దయాళ్ నగర్ లోని మున్నూరు కావు సంఘం కార్యాలయంలో నిర్వహిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో నేరేడ్ మెట్ మున్నూరు కావు సంఘం నాయకులు సింగం సత్తయ్య, తోట నాగేశ్వర్, అప్పాల శ్రీనివాస్,సింగం మధుసూదన్, కోల నాగేష్, పల్లుల శ్రీనివాస్, సింగం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# సాహిత్యము వర్ధిల్లాలి...



కొండపి యస్ వి గణేష్ బాబు .

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వుస్తకాల పండుగ ను సందర్శించారు. కవి సింహా పొకూరి కాశీపతి ,కవి సామ్రాట్ విశ్వనాథ సత్యారాయణ మన తెలుగు సాహిత్యంలో ఉద్దండులు అన్నారు. వారి స్పూర్తి తో తెలుగు సంస్కృాఎతి సాహిత్యాన్ని కాపాడాలని మక్కువ తో తాను 28 వుస్తకాలకు ఒక ద్రవ్య దాతగా సహకరించామన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృాఎష్ణదేవరాయలు మచిలీపట్నం సమీపంలోని శ్రీకాకుళంలోని ఆంధ్రా మహా విష్ణువు దేవాలయంలో ఆముక్త మాల్యదమ్ గ్రంథం వ్రాశారు తెలుగులో. మనము కూడా రోజుకు ఒక పద్యం గానీ శ్లోకము గానీ చదివి ఆనందించి తెలుగు భాష ను కాపాడాలి ....అన్నారు. రోజుకు కనీసం ఒక గంట ఆయిన తెలుగులో మాట్లాడాలి. వుస్తకాలు ఎవుడు కొని చదవాలి– అన్నారు.

తెలుగు సభలు విజయవాడలో జరుగుతున్నాయని విజయవంతం చేయాలి అని పేర్కొన్నారు.. అభిరుచి గల ప్రముఖ తెలుగు సినీ నిర్మాత క్రియేటివ్ కమర్షియల్స్ అధినేత కె యస్ రామా రావు ని ఈ వుస్తక పండగలో కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ వుస్తకాల పండుగ కనిసం 3 వారాలు ఉండాలని కోరారు. ఆరోగ్యకర వాతావరణము లో జరిగిందన్నారు.

# అనధికారిక సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోండి




–సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అనధికారికంగా కొనసాగుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, చైర్మన్ డి ఎస్ రెడ్డి లు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 840 సెక్యూరిటీ ఏజెన్సీలు ఉండగా తమ అసోసియేషన్ పరిధిలో 200 ఏజెన్సీ ఉన్నాయని చెప్పారు. ఇక ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా సెక్యూరిటీ సర్వీసెస్ అందిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల సంధ్య థియేటర్లో జరిగిన ఘటనలో అల్లు అర్జున్ కోసం పనిచేసిన బౌన్సర్లకు రాష్ట్రంలోని ఏజెన్సీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రణాళికా బద్ధంగా జరగాల్సిన సెక్యూరిటీ సర్వీసెస్ లను ఇష్టానుసారుగా నిర్వహించడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఘటనలో మహిళా మృాఎతి చెందడం తీవ్ర విచారకరమని అన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ వ్యవస్థపై నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడించిన అంశాలపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గత ఎంతో కాలంగా ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తూ ఒకే యూనిఫామ్ ను ఆమోదించాలని కోరుతున్నామని చెప్పారు. గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థకు తోడ్పాటును ఇవ్వాలని కోరారు.

# నూతన ఏడాది, వైకుంఠ ఏకాదశి వేళ టీటీడీ ముమ్మర ఏర్పాట్లు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినాలను పురస్కరించుకొని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏఈఓ ఉమ్మి గారి రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఇరు ఆలయాల ఇన్స్పెక్టర్లు శ్రీనివాస ప్రభు, హరికృష్ణ, ధర్మ ప్రచార పరిషత్ ఏఈఓ సత్యనారాయణ, నిరంజన్ కుమార్ ల తో కలిసి ఆయన మాట్లాడారు. జనవరి 1న ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం, ప్రముఖులతో కలిపి భక్తులకు ఉంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున రాత్రి 12 గంటలకు ఆలయ ద్వారాలు తెలుసుకుంటాయని అన్నారు అనంతరం ఉదయం 3 గంటల నుండి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖులకు ఉదయం 3 : 30 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు సర్వదర్శనంతో కూడిన సేవలు కల్పిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఇరు ఆలయాల్లో ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అఖండ విష్ణు సహస్రనామం, ఉదయం 10 : 30 గంటల నుండి 12 గంటల వరకు శాస్త్రీయ సంగీతం, 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నమాచార్య కీర్తనలు, సాయంత్రం 6 గంటల నుంచి ఓకల్ శాస్త్రీయ సంగీతం, 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నామ సంకీర్తనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఈ రెండు పర్వదినాలలో భక్తుల తాకిడి అంచనాలకు మించి ఉన్నందున, ఈసారి ముందస్తుగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం, మంచినీరు, అన్నప్రసాదాల వితరణ, బాదంపాలు అందించను న్నట్లు తెలిపారు. ఈ పర్వదినాలలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల సేవలో తమ వాలంటీర్లు, శ్రీవారి సేవకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. వెంకటేశ్వర స్వామి భక్తులు టీటీడీ ఆధ్వర్యంలో కల్పిస్తున్న ఈ సేవ అవకాశాలను ఉపయోగించుకోవాలని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# జీవిత సత్యాన్ని ఎత్తిచూపటమే కవిత్వం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జీవిత సత్యాన్ని ఎత్తిచూపడమే కవిత్వమని, ఇప్పటి జీవితం విస్తృతం అయితే కవిత్వం రాయడానికి అవకాశం లభిస్తుందని డా. చిలుక భాస్కర్ ఉద్దేశించి ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. చిలుక బ్రదర్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. చిలుక భాస్కర్ పదవీ విరమణ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన 'భాగ్యనగరంలో భాస్కరుడు' అభినందన సంచిక, 'తీరం చేరని కెరటాలు' (కవితా సంపుటి) గ్రంథాల ఆవిష్కరణ మహాసభ సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి భాస్కర్ ఈ స్థాయికి ఎదిగారని, తెలుగులో సాధారణమైన పదాలతో భాషపైన పట్టు సాధించారని తెలిపారు. భాస్కర్ కోవిడ్ సమయంలో రాసిన కవితలు చాలా బాగున్నాయని ఆయన కొనియాడారు. ఈ సభకు తెలంగాణ విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ గుండె డప్పు కనకయ్య అధ్యక్షత వహించగా, సభలో అంబేద్కర్ యువజన సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు, హైదరాబాద్ డీఈఓ రోహిణి, డా. మంథని శంకర్, దాస్యం సేనాధిపతి, డా.ఎన్. విజయ్ భాస్కర్, చిలక భాస్కర్, సంజీవరావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీ బాధితులకు అండగా నిలుస్తాం

## ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హామీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చిత్రపురి కాలనీలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి బాధితులందరికీ అండగా నిలుస్తామని, దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిలిం డైరెక్టర్, ప్రొడ్యూసర్, ఫిలిం డివిజన్ ప్రజా నాట్య మండలి కార్యదర్శి మద్దినేని రమేష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ను పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ. .చిత్రపురి కాలనీలో 2005 -2015 మధ్యలో ట్యాంపరింగ్, 129 మార్ఫింగ్ అలాట్మెంట్స్,1055 ఎక్స్ట్రా సభ్యత్వాలు,250 ఫోటోస్ లేని ఓటర్ల జాబితాలు, కోట్ల రూపాయల కుంభకోణాలు వీటన్నిటిని రౌండ్ టేబుల్ ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పక్షాలను పిలిచి చర్చిస్తామన్నారు. తప్పనిసరిగా బాధితులకి న్యాయం చేస్తామని,ప్రజలందరికీ వినోదాన్ని పంచి ఇచ్చే కార్మికులకి న్యాయం చేసే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ బాధితుల వెంట ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు విజయ మల్లంగి, ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యమున గౌడ్, డాక్టర్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష నాయుడు, పార్టీ అధికార ప్రతినిధి, జావిద్ షరీఫ్ రామన్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ



శాల్మిలి కడెం ఎన్ సీ సీ నీవే వింగ్ ఉత్తమ కేడెట్ గా ఎన్నికైంది. ఆదిలాబాద్ కాగజ్ నగర్ వాసిశాల్మిలి. బీటెక్ చదువుతుంది. న్యూ ఢిల్లీ లో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపికైంది శాల్మిలి.

# దూద్ బౌలిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



చార్మినార్ మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గంలో దూద్ బౌలి డివిజన్లోని హెచ్ఎం బాక్యూట్ హాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపిస్తూ ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించడం ప్రజలందరికీ మహా సంతోషకరమైన శుభవార్త అన్నారు, రక్తం చిందించకుండా పాప క్షమాపణ జరగదనిదేవుని మాటకు లోబడకుండా పాపం చేసిన కారణంగా నిత్య నరకము నుండి రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి సిలువలో పవిత్రమైన రక్తమును కార్చి పాపక్షమాపణ పాపవిమోచన కలిగిస్తున్నాడనారు,

# తెలంగాణ స్టేట్ సెయిలింగ్‌లో సత్తాచాటిన ఓల్డ్ నల్ల గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు




హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో తెలంగాణ సెయిలింగ్ చాంపియన్షిప్ సుహేమేషేక్ అధ్యక్షతన డిసెంబర్ 28న జరిగిన పోటీలలో ఓల్డ్ నల్ల గుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన నాల్గవ తరగతి చదువుచున్న అర్షీన్ అహ్మద్ స్టేట్ సబ్ జూనియర్ చాంపియన్ షిప్ బాలికల విభాగంలో రెండవ స్థానం దక్కించుకొని వెండి పత పతకాన్ని గెలుచుకుంది. ఇదే పాఠశాలకు చెందిన 5వ తరగతి చదువుతున్న యువరాజ్ గుప్తా స్టేట్ సబ్ జూనియర్ చాంపియన్ షిప్ లో రెండవస్థానం దక్కించుకొని వెండి పతకాన్ని గెలుచుకున్నాడు. రాష్ట్రస్థాయిలో 15 జిల్లాలనుండి 131 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ చాంపియన్ షిప్ దేశంలోనే - అతిపెద్ద చాంపియన్ షిప్ కావడం అందులో ఓల్డ్ నల్లగుట్ట సికింద్రా బాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన అర్షీన్-అహ్మద్, యువరాజ్ గుప్తా లు విజయకేతనం ఎగరవేయడం తమకెంతో సంతోషంగా ఉందని పాఠశాల హెడ్మాస్టర్ చిన్నాబత్తిని శౌరి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## చీఫ్ సిటీ ప్లానర్‌ను కలిసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్ మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లో భవన నిర్మాణ అనుమతులను త్వరితగతిన అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సోమవారం డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను గ్రేటర్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భవన నిర్మాణ అనుమతులలో జ్యాప్యం అవుతుందని ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుని భవన నిర్మాణ అనుమతులను త్వరగా ఇవ్వాలని కోరానని ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన సిసిపీ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమాన పరచిన అమిత్‌షాను తొలగించాలి : సిపిఎం డిమాండ్




కాప్రా ,మేజర్ న్యూస.. అంబేద్కర్ పట్ల, హేళనగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే పార్టీ నుండి మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలని సిపిఎం పార్టీ కాప్రాసర్కిల్ కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమం. చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. చంద్రశేఖర్, జి.శ్రీనివాసులు మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం శాఖ మంత్రి పార్లమెంటులో అవమానకరంగా అసభ్యకరంగా మాట్లాడిన తీరని క్షమించరానిదని అన్నారు. వెంటనే అమిత్ షా పార్లమెంటు సాక్షిగా భారతదేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని అన్నారు. వెంటనే అమిత్ షా పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్, సర్కిల్ కమిటీ సభ్యులుకె .వెంకటాచారి, డీకే.దుర్గయ్య,శివ నారాయణ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ దేవి రెడ్డి,శ్రీ మన్నారాయణ,సోమయాచారి, జీవి రావు, వెం కటాద్రి, బి ఆదామ్ , గోవింద్ ,పి.కృష్ణారెడ్డి,ఎల్లారెడ్డి,సురేష్,మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ సంక్షేమ సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి –2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధురానగర్ సీఐ జి.శ్రీనివాస్ వర్మ, గౌరవ అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సమితి ప్రస్తుత అధ్యక్షులు మనోహర్‌రావు మాట్లాడుతూ ముందుగా అతిథులకు, కాలనీ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాలనీలో హాస్టళ్ల వలన కొన్ని అసాంఘిక కార్యక్రమాలు, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని, వీటిని అదుపు చేసేందుకు పోలీసు అధికారులు శ్రద్ధ తీసుకుని పెట్రోలింగ్ పెంచాలని సీఐని కోరారు. సీఐ శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కాలనీలోని సీసీ కెమెరాల ద్వారా చాలా వరకు దొంగతనాలను గుర్తించి, ముఖ్య ంగా వాహన దొంగలను త్వరగా పట్టుకోవడం, వారి నుండి దొంగిలించిన వస్తువులను సకాలంలో రికవరీ చేయడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో హాస్టళ్ల నిర్వాహకులతో ఇదే సామాజిక భవనంలో మీటింగ్ నిర్వహించి, వారికి తగిన సూచనలు ఇస్తామని తెలిపారు. కాగా, మధురానగర్ కాలనీతోపాటు చుట్టు పక్కల కాలనీల వాసులు తమకు మంచి సహకారం అందిస్తున్నారని, దీనివలన మధురానగర్ పోలీస్ స్టేషన్ 'ఏ' గ్రేడ్ కేటగిరీలోకి చేరడం జరిగిందని సీఐ శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఇక నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే ఫోన్ ద్వారా తమకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి, గౌరవ అతిథులను సంక్షేమ సమితి వారు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్నో నెలలుగా డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, విస్తరిస్తున్న శివారు ప్రాంతాల మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కలిసి హాజరైన ప్రజావాణి కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య నిర్వహించిన కార్యక్రమంలో వారు లేని ఖాళీ కుర్చీకి సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు ఇంటి నెంబర్లను నెల, 15 రోజుల క్రితమే ఇచ్చి ఎన్నో సంవత్సరాల క్రితం ఇంటి నెంబర్ వచ్చినట్లు దొంగ పర్మిషన్లు సృష్టించి తప్పుడు పత్రాలను విడుదల చేస్తూ జిహెచ్‌ఎంసి నిబంధనలను అధికారులు ఉల్లంఘిస్తున్నారన్నారు. వీటిపై వెంటనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ సంబంధిత అధికారి లాంగ్ లీవ్ లో ఉండడం వలన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కి బాధ్యతలు తాత్కాలికంగా ఇవ్వడంతో తాను కూడా అందుబాటులో లేకపోవడంతో జోనల్ కమిషనర్ కి సమస్యలు తెలియజేయడంతో అధికారుల మధ్య సంబంధం లేకపోవడం వలన డివిజన్లో ఉన్న ప్రధాన సమస్యలను ఎవరికి చెప్పలేని దీనమైన పరిస్థితిలో ఉన్నామని అన్నారు. ప్రజా పాలనలో చేస్తున్న ఇందిరమ్మ ఇల్లుల సర్వే కేవలం కాంగ్రెస్ నాయకులకే నా లేక రాష్ట్ర ప్రజలందరికా. ప్రజలందరికీ అయితే కనీసం స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేస్తున్న అధికారులు స్వయంగా జిహెచ్‌ఎంసి వారైనా లేక నకిలీ అధికారుల అనే తెలియని పరిస్థితిలో ప్రజలు ఆందోళన పడుతూ మమ్మల్ని సంప్రదిస్తున్నారని, అదేవిధంగా ఇంతకుముందున్న టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు కేవలం వాళ్ళ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ప్రజలు మాతో అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి లైట్స్ విభాగం, అర్బన్ బయోడైవర్సిటీ,టౌన్ ప్లానింగ్, ఇతర సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంను పురస్కరించుకుని వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ కమ్ కో–ఆర్డినేషన్ సమావేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని,ఈనెల 31వ తేదిన వెస్ట్ జోన్ పరిధిలో పబ్లిక్ ప్లేసెస్‌లో నిర్వహించే ఏంటర్‌టైన్‌మెంట్ కమ్ అమ్యూజ్‌మెంట్ (బబ్స్,బార్,అండ్ రిస్టారెంట్,స్టార్ హోటళ్లు) యాజమాన్యాలు సెఫ్ట్ అండ్ సెక్యూరిటీపై తీసుకోవల్సి జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ కమ్ –కో –ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేనేజర్లు,సెక్యూరిటీ ఆఫీసర్లు, లైసెన్స్ హోల్డర్లులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం పేరిట విచ్చలవిడిగా అసభ్యక రంగా ప్రవర్తిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని డి.సి.పి. కోరారు. ఏస్టాబ్లిష్‌మెంట్‌లు మైనర్‌లకు ఏమాత్రం ఆల్కాహాల్‌ను అనుమతించవద్దని ,ఏవరైనా డ్రింక్‌చేస్తే,ఆలాంటివారు ప్రత్యేకంగా డ్రైవర్లను ఏర్పాటు చేసుకుని,క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నారు. న్యూ ఇయర్ అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌వల్ల జీరో రోడ్డు యాక్సిడెంట్లు కావాలన్నారు. ఏస్టాబ్లిష్‌మెంట్ పరిసరరాల్లో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేశామని,ఏమాత్రం తాగిన మైకంలో విచ్చలవిడిగా వ్యవహారిస్తే,ఆలాంటి వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని,ఏస్టాబ్‌లిష్‌మెంట్లమీదకూడ చర్యలు తీసుకోవల్సి వస్తుందని ఆయన



హెచ్చరించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ అదనపు డి.సి.పి.టి.వి. హనుమంత్‌రావు,బంజారహిల్స్ ,జూబ్లీహిల్స్,పంజాగుట్ట,ఎస్.ఆర్.నగర్ డివిజన్ల ఏ.సి.పి.లు ఎస్. వెంకట్‌రెడ్డి,పి.వెంకటగిరి,ఎస్. మోహన్‌కుమార్,పి. వెంకటరమణలతోపాటు వెస్ట్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కె.ఎం. రాఘవేంద్ర,సిహెచ్. పరశురామ్,కె. వేంకటేశ్వర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు,బండారి శోభన్,జి. శ్రీనివాస్, టి. శ్రీనాథ్‌రెడ్డి, ఎస్.వీరా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం వడ్డించిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగుల సహాయకులకు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా 600 మంది రోగుల సహాయకులకు ప్రత్యేకంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్, కేంద్ర సంఘం తరపున బి. శంకర్,జిల్లా సభ్యులు వైదిక్,శ్రీధర్‌నాయుడు,పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,క్యాన్సర్ యూనిట్ ప్రతినిధులు శివకుమార్,చంద్రశేఖర్, సభ్యులు సాయికృష్ణ ,శివకుమార్,ఈ.ఎన్.టి. తూముకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహాయం చేయండి

## బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్సపొందుతున్న బంతా రోహిత్ సహాయంకోసం ఎదురు చూపు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ :సాయం చేయాలి అంటే ధనవంతులై ఉండాల్సిన అవసరం లేదు... తోటి వారికి సాయపడాలి అని మనసు ఉంటే చాలు... ఎంత చిరు ఉద్యోగి అయినా మానవత్వం చాటు కోవచ్చు... లైన్స్‌క్లబ్ బంజారాహిల్స్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ సామాజికవేత్త కెల్లా వెంకట్రావు అన్నారు. సోమవారం బ్లడ్ క్యాన్సర్‌తో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బంతా రోహిత్, వయస్సు 19 సంవత్సరాలు ఇతను బ్లడ్ క్యాన్సర్‌తో (ఎమ్ఎన్‌జె ఇన్‌స్టూట్ ఆఫ్ అంకాలజీ అండ్ స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్ట్యూట్‌లో) చికిత్స పోందుతున్నారని కెల్లా వెంకట్రావు తెలిపారు. ఆయన స్నేహితులతో కలిపి సుమారు 30వేల రూపాయలు వసూలు చేసి రోహిత్‌కు ఆర్ధిక సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య ఖర్చులు సుమారు 50 లక్షల వరకూ అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. వీరికి ఎవరైనా ఆర్ధిక సహాయం చేయాలనికుంటే (బ్యాంకు పేరు ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంక్, ఎకౌంట్ నెంబరు 112901000011381, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఐఒబిఎ0001129, ఫోన్ నెంబరు 7330793182కు సంప్రదించి ఎవైనా ఆర్ధిక సహాయం చేయవచ్చని కెల్లా వెంకట్రావు తెలిపారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మమత మెడికల్ హాస్పిటల్, కాలేజ్ వద్ద క్రోధి నామ సంవత్సర ధనుర్మాస అమావాస్య రోజును పురస్కరించుకుని సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కొలన్ వీరేంద్ర రెడ్డి, ప్రదీప్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవస్థాపక కోశాధికారి తూములూరి అనిల్ కుమార్ గుప్త, వంగపల్లి నవీన్ కుమార్, భార్గవ్, పద్మావతి, వినయ్, కిరణ్, మహాదేవ్, సౌమ్య, ఆర్య వైశ్య సోదరి సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా 200 మందికి అన్నదానం చేశారు.

## కురుమ విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేసిన ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోగల కురుమలు విద్యా రంగంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఏంతైనా ఉందని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఏమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు. ఆదివారం ఆఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ అవార్డులు,నగదు పురస్కాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర్ గీతా గోటి ఆర్.మురళీధర్,సి.రాఘవేందర్,కట్ట మల్లేశం,దేవర రాజేశ్వర్,కె. నరసింహ,నర్స విశాల్, దేవర కృపాకర్,ఎం.రాజేందర్,సి. కిశోర్,సి.విక్రమ్,ఎం. నవీన్,ఏ .సాయికాంత్, కాలే అమర్‌నాథ్,టి. అరుణ్‌కుమార్‌లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ కొప్పుల వెలమ వార్షికోత్సవ సభ



- నిష్ణాతులైన మేధావులు, ప్రముఖులకు ఘన సత్కారం
- సమాజానికి సేవలు అందిస్తున్న కొప్పుల వెలమల గౌరవం
- అందరం ఐక్యతతో ఉండి నిరుపేద కొప్పుల వెలమ అభివృద్ధికి కృషి
- అన్ని వర్గాలు ఏకమై సమాజానికి సేవలు అందించాలని నిర్ణయం



శేరి లింగంపల్లి, మేజర్ న్యూస్: అట్టహాసంగా కొప్పుల వెలమ వార్షికోత్సవం కూనిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కొప్పుల వెలమ రాష్ట్ర అధ్యక్షులు పోల లక్ష్మణ్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కొప్పుల వెలమల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొల్లి రామకృష్ణ, డి.ఎస్.పి తేర్లి శివున్నాయుడు, పారిశ్రామికవేత్త గొల్లు బాబురావు, విద్యాసంస్థల అధినేత నల్ల అప్పల నాయుడు, ఆరోగ్య డైట్ చైర్మన్ డాక్టర్ పూడి లక్ష్మణ్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ (గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్), గొర్లె వెంకట నరసింహారాజు, సినీ ఎడిటర్ ప్రవీణ్ పూడి, కిరో థెరపిస్ట్ నటుడు దర్శకుడు డాక్టర్ గవిరెడ్డి గౌరీ శంకర్, హైకోర్టు న్యాయవాది పెద్దింటి అనిల్ ముఖర్జీ లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలకు పూలమాలలు వేసి, శాలువా కప్పి, సన్మాన పత్రాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కూనిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కొప్పు వెలమల సంక్షేమానికి తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. కొప్పుల వెలమలలో అభివృద్ధి చెందిన వారు కొప్పుల వెలమల్లో నిరుపేదలుగా ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. వివిధ రంగాలలో అభివృద్ధి చెంది సమాజానికి సేవలందిస్తూ కొప్పుల వెలమల జాతి అవునత్యాన్ని ప్రపంచానికి ఇనుమడింప జేయాలని సూచించారు. సన్మానాన్ని అందుకున్న ప్రముఖులు మాట్లాడుతూ తాము కొప్పుల వెలమల కులంలో జన్మించి కష్టపడి చదువుకొని దేశ విదేశాల్లో సైతం సేవలందిస్తున్నామని అన్నారు. తాము కొప్పుల వెలమల కులంలో జన్మించిన రుణాన్ని తీర్చుకునేందుకు కులంలో ఉన్న నిరుపేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కాలెండర్ 2025ను ఆవిష్కరించారు.. రాష్ట్ర సంఘ అధ్యక్షులు పోల లక్షున్ నాయుడు, సహాయ కార్యదర్శి రాయపల్లి వెంకట్‌రావు, అల్లు వెంకట మల్లీశ్వర రావు, నల్ల బలరాం, శీరా తవిటి నాయుడు , మత్రాపు సత్యం, తెంటు ముసలినాయుడు, పకీర్ నాయుడు, పప్పుల ధనలక్ష్మీ, కొల్లి రమ్య, బంకురు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కమిషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 130 ఆర్జీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన విన్నపాల పై ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారం పై ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర పరిధిలో తనిఖీ చేసి అక్రమ నిర్మాణాల పై నోటీసులు జారీచేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పై నివేదిక అందించాలని సూచించారు. అందుకు ప్రత్యేక అడిషనల్ సి సి పి నియమించి ఆయన పర్యవేక్షణ లో సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సి సీ పీ నీ ఆదేశించారు తాను టౌన్ ప్లానింగ్ అర్జీ ల పై వారం వారం సమీక్షించడం జరుగుతుందని క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులు క్రమ శిక్షణ చర్యలకు వెనుకాడ వద్దని కమిషనర్ సి సి పి సి ఆదేశించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 48 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 29, ట్యాక్స్ విభాగానికి 9, సి.ఇ మెయింటెనెన్స్ 3, ఫైనాన్స్, హెల్త్, ల్యాండ్ అక్విజేషన్ 2 ఫిర్యాదుల చొప్పున, హౌసింగ్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 35, సికింద్రాబాద్ జోన్ లో 18, శేరిలింగంపల్లి జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్ జోన్ లో 11, ఖైరతాబాద్ జోన్ లో ఒక విన్నపం అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సుభద్ర దేవి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సరోజ, సత్యనారాయణ, రఘు ప్రసాద్, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి లు గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, వాటర్ వర్క్స్ డి.జి.ఎం. సాయి రమణ, హౌసింగ్ ఈ ఈ పి.వి రమణ, రాజేశ్వర్ రావు, యు.బి.డి డైరెక్టర్ శ్రీనివాస రావు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ మూర్తి రాజు, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి, యు.సి.డి జె.సి దేవేందర్ రెడ్డి ఎస్టేట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ హైదరాబాద్ వార్షిక సమావేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బంజారాహిల్స్ రోడ్డు నెం.12 నగర పోలీస్ కమీషరేట్ ఐసిసిసి బిల్డింగ్‌లోని ఆడిటోరియంలో రిప్రెంజెటివ్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి చైర్మన్,జాయింట్ కమీషనర్ జె. పరిమల్ హనా నూతన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ పోలీస్ ఆఫీసర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు,సొసైటీ సెక్రెటరి నల్లా శంకర్‌రెడ్డి ప్రత్యేకంగా సొసైటీకి సంబంధించిన వార్షిక నివేదికను సమావేశంలో ప్రత్యేకంగా చదివి వినిపించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరి సి. నవీన్‌కుమార్,కోశాధికారి జి ఎం.ఎస్. విక్టర్,సొసైటీ డైరెక్టర్లు కె. రత్నకుమారి,ఎ. ఎస్.డి.శాంతి,ఎం. కేశవ్,డి. లక్ష్మణ్‌కుమార్,పి.వినీత్, బి. అప్పలసూరి,కో-ఆప్టేడ్ సభ్యులు కె. జనార్ధన్‌రెడ్డి,కె.శ్రీశైలంలు తదితరులు పాల్గొన్నారు.




## న్యూ ఇయర్ వేడుకల్లో
# నిబంధనలు పాటించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: న్యూ ఇయర్ వేడుకల్లో పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని నాగోల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూర్య నాయక్ సూచించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ నూతన సంవత్సర వేడుకలు జరువుకునే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్తే తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరువుకోవాలనీ సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరువున భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రెవింగ్ తనీఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్ర మాలు అయినా సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలన్నారు. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్లు ఇవ్వవద్దన్నారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని నాగోల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలనీ సూచించారు.

# రేషన్ బియ్యం పట్టివేత






హయత్ నగర్, మేజర్ న్యూస్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ లోని వినాయక నగర్ కాలనీలో ఉంటున్న జాటోత్ కుమార్ చుట్టుపక్కల గ్రామాల్లో పిడిఎస్ బియ్యా న్ని తక్కువ ధరకు సేకరించి వనస్థలి వురం లో ఉండే నెహ్రూకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. నమ్మదగిన సమాచారంతో పోలీసులు సోమవారం హయత్ నగర్ సూర్య నగర్ కాలనీ కమాన్ ముందు తనిఖీలు చేపడుతుండగా ఆటోలో ఐదు క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నారు. కెమెరా పోలీసులు జాటోత్ కుమార్, నెహ్రూ లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# న్యూ ఇయర్ వద్దు.. ఉగాది ముద్దు




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జనవరి వద్దు ... ఉగాది ముద్దు అని బీజేపీ నాయకుడు నార్లపూరం శ్రీనివాస్ అన్నారు. సోమవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్‌లో గాంధీ విగ్రహం వద్ద జనవరి1 వద్దు, ఉగాది ముద్దు అని ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ముదిరాజ్, వెంకటరామిరెడ్డి, ఆంజనేయులు, జిత్తుబాబు, దామోదర్ నేత, నాగరాజుగౌడ్, కృష్ణ, కుమార్ గుప్తా, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్‌లకు కౌన్సిలింగ్

**• ముఖ్య అతిథిగా హాజరైన బాలానగర్ ఏసిపి హనుమంతరావు • బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న నూతన సంవత్సర వేడుకల దృ్యఎష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 12 మంది రౌడీషీటర్లకు. అనుమా దాస్పదంగా తిరుగుతున్న రౌడీషీటర్లకు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే నూతన సంవత్సర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అంతేకాక జైలుకు తరలిస్తా మని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృాఎత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందర పాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఏతివేస్తామని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృాఎష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హిత వు పలికారు. ఈ కార్యక్ర మంలో డిఎస్ఐ సుభాష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



హయత్నగర్, మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు శ్రీనివాస్రెడ్డి తెలిపారు. సోమవారం విలేక రుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈనెల 31న రాత్ర హయత్ నగర్ పరిధిలో విస్తృాఎత తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువత న్యూ ఇయర్ వేడుకలు 12:30 లోపు ముగించుకోవాలని తెలిపారు. రోడ్డుపైన కేక్ కటింగ్, న్యూసెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో సౌండ్ బాక్స్ లు డీజే లు ఉపయోగించవద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధమన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కూడా కేసు నమోదు అవుతాయన్నారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలన్నారు. రోడ్లపై ఎవరన్నా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే ప్రజలు నేరుగా 100 నెంబర్ కు డయల్ చేయాలని సూచించారు.

## ఆల్వాల్, వెంకటాపురం ఇందిరానగర్‌లో కాల బైరవ దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ లో గల శ్రీ ప్రసన్నఆంజనేయ సీతారామస్వామి, కాలభైరవ దేవాలయం లో సోమవారం నీవహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో అభిషేకం, కుమ్మండా దీపారాధనలో 200జంటలు పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఐ కార్యక్రమంలో రాష్ట్ర ఒ. బి. సి.నాయకులు చిత్రాలా సంతోష్ సాగర్, మాజీ కార్పొరేటర్ గీతారాణి, ఆలయ కమిటీ సభ్యులు పంతులు శంకర్, పాండుసాగర్, విజయ కుమార్, శ్యామ్ గోపాల్ నాయక్, రాము, నానీ, పద్మ, బుజ్జక్క, బిజెపి నాయకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ శోభా..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అయ్యా వారు శ్రీనివాసుడు కలిసిన తర్వాత అమ్మ వారిని కలిసిన గీతా మూర్తి కుటుంబం. తిరుపతి లో వెలసిన శ్రీ పద్మావతీ అమ్మ వారిని దర్శించుకున్న బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ బీజేపి సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి, భీమ్ సేన్ మూర్తి, నూతన వధూ వరులు తనయుడు సౌరభ్, కోడలు రోశిణి.


# నూతన సంవత్సర వేడుకలు



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బాలలచే సంప్రదాయ నాట్యాలు నిర్వహించారు. ఈ వేడుక రవీంద్ర భారతి లో జరిగింది. జస్టిస్ శేష శయనా రెడ్డి అంజుబాబు విజయ కుమార్ ఇ. భవాని పద్మజ ధనలక్ష్మి అతిధులుగా హాజరయ్యారు.

## టీటీడీ సిఫార్సు లేఖలపై స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

**- చంద్రబాబు, టీటీడీ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపిన స్పీకర్ ప్రసాద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంపీ లు, ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను అంగీకరించాలని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు లకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. సిఫారసు లేఖల అంగీకారంతో తెలంగాణ భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం, వసతి మరింత సులభమవుతుందన్నారు. తిరుమలలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అంగీకరించాలని కొద్ది రోజుల క్రితం తను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. సిఫారసు లేఖల అంగీకారానికి ఆమోదం తెలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు లకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30)ః ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జై న్ అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఇతర అధికారులుపాల్గొన్నారు.

